# ప్రభాత సూర్య
PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 22 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఐదేళ్లలో రిటైల్ రంగం వృద్ధి డబుల్

దేశంలో రిటైల్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యం తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో బఫర్‌గా పనిచేసే మనదేశ మార్కెట్ ఇందుకు ఊతమిస్తోంది. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారత రిటైల్ రంగం దాదాపు 1.93 ట్రిలియన్ డాలర్ల(రూ. 168 లక్షల కోట్ల)తో రెట్టింపునకు చేరుకుంటుందని డెలాయిట్–ఫిక్కీ సంయుక్త నివేదిక వెల్లడించింది. 2024లో స్పాటింగ్ ఇండియాస్ ప్రైమ్ ఇన్నోవేషన్ మూమెంట్ నివేదిక ప్రకారం, దేశ రిటైల్ రంగం రూ. 75 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో ఈ రంగం ఏటా 10 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోంది. ప్రధానంగా డిజిటల్ వినియోగం, ప్రీమియమైజేషన్‌తో పాటు పట్టణ, ఇతర ప్రాంతాల్లో ఈ–కామర్స్ వృద్ధి వేగంగా విస్తరిస్తుండటం, వినియోగం బలంగా ఉండటంతో రిటైల్ రంగానికి కలిసి వస్తుంది.


విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


# యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ

6

## 'ఓట్ల చోరీ'తో ఫలితాలు తారుమారు

- ఎన్నికల సంఘంతో కాషాయ పార్టీ కుమ్మక్కై ఓట్ల అవకతవకలకు పాల్పడేందుకు అనుమతించబోం
- ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట ఓట్ల చోరీకి కాషాయ పార్టీ యత్నిస్తోంది



6





# బ్యాంకులపై.. భారీగా ఫిర్యాదులు!

- సేవల్లో వైఫల్యంపై పెరుగుతున్న కంప్లెయింట్లు
- సామాజిక మాధ్యమాల్లోనూ కస్టమర్ల ఏకరువు
- అంబుడ్స్‌మన్ కూవెల్లువెత్తుతున్న విన్నపాలు

# సిటీబస్సు ట్రిప్పులకూ బ్రేక్!

## వాన కురిసే వేళా అంతే...




- ప్రయాణికుల రద్దీ తక్కువున్న సమయంలో సర్వీసుల సంఖ్య కుదించాలని నిర్ణయించిన ఆర్టీసీ
- డిపో మేనేజర్లకు మౌఖిక ఆదేశాలు.. గత ఆదివారం నుంచి అమలు షురూ
- ఆరోజు రాత్రి బస్సుల జాడ లేక గంటల తరబడి రోడ్లపైనే గడిపిన జనం
- డీజిల్ ఖర్చును తగ్గించుకునేందుకు ఆర్టీసీ ఆరాటం
- లాభనష్టాల ఆధారంగా బస్సులు నడిపే నిర్ణయం

**సూర్య హైదరాబాద్**

ఆదాయం పెంపుపై దృష్టి సారిస్తున్న ఆర్టీసీ.. మరోవైపు ఖర్చులను కూడా నియంత్రించుకునే పనిలో నిమగ్నమైంది. ఇప్పుడు ఈ ఆలోచన నగరవాసులపై పెద్ద ప్రభావమే చూపబోతోంది. వానలు కురిసిన సమయంలో, పండుగల వేళ రద్దీ అంతంత మాత్రమే ఉంటోందని భావిస్తున్న ఆర్టీసీ, ఆయా సమయాల్లో బస్సులను పరిమితంగానే నడపాలని యోచిస్తోంది. ఇటీవల వర్షం కురిసిన ఓ రోజు కొన్ని ప్రాంతాల్లో తక్కువ రద్దీతో బస్సులు తిరగటాన్ని గుర్తించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఆ సమయంలో ప్రయాణికుల రద్దీ తక్కువగా ఉంటుందని, అలాంటి సమయాల్లో బస్సుల సంఖ్య తగ్గించి తిప్పాలని డిపో మేనేజర్లను మౌఖికంగా ఆదేశించారు. శనివారం మరోసారి పరిశీలించిన అధికారులు, రద్దీ తక్కువగా ఉన్నా.. ఎక్కువ బస్సులు ఎందుకు తిప్పుతున్నారంటూ సిటీ అధికారులను ప్రశ్నించారు. దీంతో సంబంధిత అధికారులు అందరు డిపో మేనేజర్లకు మరోసారి సీరియస్‌గా మౌఖికంగానే ఆదేశాలిచ్చారు. ఆదివారం నుంచి బస్సుల సంఖ్య తగ్గించాలని - మిగతా2లో

# గతంలో తెలుగువారికి మద్దతిచ్చారా?




- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్న
- ఇప్పటికే 20 లక్షల టన్నులు సరఫరా చేసినట్లు వెల్లడి
- మరో 2 లక్షల టన్నులు రాబోతున్నట్లు స్పష్టీకరణ

**సూర్య హైదరాబాద్**

ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల తరఫున పోటీ చేస్తున్న తెలుగు వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని ఎంపీలు మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఇదివరకు తెలుగువారైన వెంకయ్యనాయుడుకు మద్దతివ్వాలని రేవంత్‌రెడ్డి ఇలాగే పిలుపునిచ్చారా? లోక్‌సభ - మిగతా2లో




## పెట్రోల్, డీజిల్ ధరల భారం

# ప్రజలపై పడనివ్వం

- ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి
- ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వినియోగదారులకు ఊరట కల్పించాం
- ఇథనాల్ మిశ్రమంతో రైతులకు రూ.1.25 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు
- విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ ఇంధన భద్రతకు చర్యలు

2లో



# సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ
- వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు
- మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. ఎనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు

6

## 31 అర్ధరాత్రి నుంచి 'ఆరోగ్యశ్రీ' బంద్

- ప్రభుత్వానికి నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ అల్టిమేటం
- 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి..ప్యాకేజీలు పునఃసమీక్షించాలి
- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓకు తన్వా నోటీసు




# ఇంజనీరింగ్ ఫీజులు.. మళ్లీ మొదటికి

- కాలేజీలతో మరోసారి కసరత్తు చేయాలని ఎఫ్‌ఆర్‌సీకి ప్రభుత్వం సూచన
- ఆడిట్ నివేదికలు.. కాలేజీ డాక్యుమెంట్లు పునఃపరిశీలించాలని ఉత్తర్వులు
- నాణ్యతా ప్రమాణాల్లో పురోగతి ఆధారంగా ఫీజుల పెంపు
- ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో తాజా షెడ్యూల్ విడుదల చేసిన ఎఫ్‌ఆర్‌సీ

**సూర్య హైదరాబాద్**

ఇంజనీరింగ్ ఫీజుల వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. ఫీజులపై మరోసారి కసరత్తు చేయాలని రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (టీజీఎఫ్‌ఆర్‌సీ)కి ప్రభుత్వం సూచించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సిఫార్సులను ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 160 కాలేజీలతో ఎఫ్‌ఆర్‌సీ తిరిగి సంప్రదింపులు జరపాలని ప్రభుత్వం సూచించింది. కాలేజీలు గతంలో సమర్పించిన పత్రాలు, ఖాతా పుస్తకాలను మళ్లీ పరిశీలించాలని పేర్కొంది. ఎఫ్‌ఆర్‌సీకి సమర్పించే వివరాలన్నీ నిజమైనవేనని కాలేజీల నుంచి నోటరీ అఫిడవిట్ తీసుకోవాలని.. ఒకవేళ ఏ విషయమైనా నిజం కాదని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జీవోలో ఆదేశించింది. ఫీజుల నిర్ధారణలో ఎఫ్‌ఆర్‌సీకి పూర్తి స్వేచ్ఛ ఉందని.. కాలేజీ నాణ్యతను - మిగతా2లో



# 31 అర్ధరాత్రి నుంచి 'ఆరోగ్యశ్రీ' బంద్

హైదరాబాద్

పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించని పక్షంలో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) తెలిపింది. గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్‌కు గురువారం నోటీసు పంపించినట్లు తన్హా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకు గాను ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగడం లేదని, ఈ పరిస్థితుల్లో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందని పేర్కొన్నారు.

**రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు**

ఆరోగ్యశ్రీ పథకం కింద రాష్ట్రంలో 471 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు సమాచారం. 2023 డిసెంబర్ 8వ తేదీ వరకు రూ.723.97 కోట్ల మేర బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల సగటున రూ.100 కోట్లకు తగ్గకుండా చెల్లింపులు చేస్తూ వస్తున్నట్లు ఆరోగ్యశాఖ చెపుతోంది. ఈ నేపథ్యంలో గత జూన్ 9 నాటికి బకాయిలు రూ.981 కోట్లకు చేరాయి. తాజాగా ఈ బకాయిలు రూ.1,000 కోట్లకు పైగానే పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఇంత భారీ మొత్తంలో బకాయిలు ఉన్నా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాకేష్ వివరించారు.

**గత జనవరిలో సేవలు నిలిపివేత**

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో గత జనవరిలో వైద్య సేవలను నిలిపివేస్తూ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వం స్పందించి రూ.117 కోట్లు విడుదల చేసింది. అయితే అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ముఖ్యమైన ప్యాకేజీల సవరణ, క్రమం తప్పకుండా బకాయిల చెల్లింపు, ఒప్పందాల పునరుద్ధరణ వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆక్షేపిస్తూ తాజాగా మరోసారి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయించింది.

# సిటీబస్సు ట్రిప్పులకూ బ్రేక్!

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. దీంతో డిపో మేనేజర్లు ఆదివారం దాదాపు 20 శాతం బస్సు ట్రిప్పులను తగ్గించేశారు. రాత్రి పూట ఎక్కువ బస్సులను రద్దు చేశారు. రాత్రి 9 తర్వాత సింహభాగం బస్సులను డిపోలకే పరిమితం చేసి అతి పరిమితంగా నడిపారు. దీంతో ఆ సమయంలో రోడ్లపై మిగిలిపోయిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చింది.

**2019లోనూ ఇదే తరహాలో...**

2019లో దీర్ఘకాల సమ్మె తర్వాత ప్రభుత్వం ఆర్టీసీ తీరుపై సమీక్షించిన సమయంలోనూ ఇదే తరహా నిర్ణయం జరిగింది. నగరంలో రద్దీ లేని సమయాల్లో కూడా ఎక్కువ సంఖ్యలో బస్సులు తిప్పుతున్నారని, ఇది డీజిల్ దుబారాకు కారణమవుతోందని పేర్కొన్న ప్రభుత్వం, నగరంలో 2 వేల బస్సులు తగ్గించాలని ఆదేశాలిచ్చింది. అప్పుడు అంతమేర బస్సులను రద్దు చేసిన ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది. నగరంలో కేవలం 3 వేల బస్సులు మాత్రమే ఉండగా, హైదరాబాద్ నగర జనాభాతో సమంగా ఉన్న బెంగళూరులో ప్రస్తుతం 8,900 సిటీ బస్సులు తిరుగుతున్నాయి. అసలే తక్కువ బస్సులున్న తరుణంలో ఒకేసారి 2 వేల బస్సులు తగ్గించటంతో ఏర్పడిన కొరత ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ తరుణంలో రద్దీ తక్కువగా ఉన్న సమయంలో ఆ సంఖ్యను మరింత తగ్గించి నడిపితే, రోడ్లపై ఉన్న ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి వస్తుంది. కానీ, ప్రయాణికుల అవస్థల కంటే ఆదాయమే ముఖ్యమన్న తరహాలో ఆర్టీసీ వ్యవహరిస్తుండటం ఇప్పుడు నగర ప్రయాణికులకు శాపంగా మారబోతోంది. గత్యంతరం లేని స్థితిలో, జేబులో బస్‌పాస్ ఉండి కూడా ఆటోలు, క్యాబ్‌లపై ఆధారపడాల్సి వస్తోంది. మహాలక్ష్మి పథకం ఉండి కూడా మహిళలు భారీ మొత్తం చెల్లించి ఆటోలు, క్యాబ్‌లలో వెళ్లాల్సి వస్తోంది.

## పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం

దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటు ధరల్లో ఇంధనాన్ని అందించడానికి, ఇంధన భద్రతను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో తీవ్ర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయని ఆయన గురువారం పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు ఆ భారం వినియోగదారులపై పడకుండా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా 2021 నవంబర్, 2022 మే నెలల్లో రెండు విడతలుగా పెట్రోల్‌పై లీటరుకు రూ.13, డీజిల్‌పై రూ.16 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు మరింత ఊరటనిచ్చాయని తెలిపారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) కూడా 2024 మార్చిలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 2022 జూన్‌లో బ్యారెల్‌కు 116 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరినా, దేశంలో ధరలను నియంత్రించగలిగామని మంత్రి తెలిపారు. 2021 నవంబర్‌లో ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.110.04 ఉండగా, ఇప్పుడు అది రూ.94.77కు, డీజిల్ ధర రూ.98.42 నుంచి రూ.87.67కు తగ్గిందని అన్నారు. 2025 ఏప్రిల్‌లో ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచినప్పటికీ, ఆ భారాన్ని చమురు సంస్థలే భరించాయని, వినియోగదారులపై మోపలేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన భద్రత కోసం ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళుతోందని హర్దీప్ పురి అన్నారు. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం ద్వారా 2014–15 నుంచి ఈ ఏడాది జులై వరకు రైతులకు రూ.1,25,000 కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయని, దీనివల్ల రూ.1,44,000 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని వివరించారు. పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే (జూన్ 2022లో) సాధించామని, 2025 జులై నాటికి ఈ మిశ్రమం 19.93 శాతానికి చేరిందని ఆయన వెల్లడించారు.

## 'ఓట్ల చోరీ'తో ఫలితాలు తారుమారు

ఇంటర్నెట్ డెస్క్



గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలను భాజపా తారుమారు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఓట్ల చోరీ'ని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు. ఎన్నికల సంఘంతో కాషాయ పార్టీ కుమ్మక్కై ఓట్ల అవకతవకలకు పాల్పడేందుకు అనుమతించబోమని తెలిపారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా బిహార్‌లోని ముంగేర్‌లో నిర్వహించిన సభలో ఈ మేరకు ఆరోపణలు గుప్పించారు. 'ఎన్నికల సంఘం ద్వారా ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట ఓట్ల చోరీకి కాషాయ పార్టీ యత్నిస్తోంది. అయితే.. భాజపా, ఈసీ కలిసి బిహార్ ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు 'ఇండియా' కూటమి అనుమతించదు. గత లోక్‌సభ ఎన్నికల ఫలితాలనూ ఆ పార్టీ తారుమారు చేసింది. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూర్చేందుకు యత్నిస్తోంది" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చోరీ చేసిన ఓట్ల ద్వారానే ఏర్పాటైనట్లు అంతకుముందు రాహుల్ గాంధీ ఆరోపించారు. అటువంటి ప్రభుత్వానికి ప్రజాసేవ చేసే ఉద్దేశం ఉంటుందా? అని ప్రశ్నించారు. బిహార్‌లోని ఔరంగాబాద్ జిల్లా యువతతో సమావేశమైన వీడియోను 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేస్తూ.. దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ప్రజలు తమ ఓటు శక్తిని వినియోగించాలని పిలుపునిచ్చారు. సరైన ఓటరు జాబితాలే స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు పునాదిగా పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ ఫీజులు..మళ్లీ మొదటికి

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించి ఫీజులు ఖరారు చేసే అధికారం ఇస్తున్నట్లు జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దిశగా కొన్ని మార్గదర్శకాలను పొందుపరిచింది. కాగా, ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడగానే టీజీఎఫ్ఆర్‌సీ సమావేశమై 2025%–%2028 బ్లాక్ పీరియడ్‌కు ఫీజుల ఖరారు మార్గదర్శకాలపై చర్చించింది. అనంతరం కాలేజీలతో సంప్రదింపులు, పత్రాల పరిశీలనకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ప్రక్రియ ఈ నెల 25 నుంచి మొదలై సెప్టెంబర్ 3తో ముగియనుంది.

**ఫీజుల పెంపునకు ఇవే ప్రామాణికం**

' ఫీజుల నిర్ధారణకు ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని కమిటీ కొన్ని సూచనలు చేసింది. వాటిని పరిగణలోనికి తీసుకున్న ప్రభుత్వం ప్రధానంగా ఆరు మార్గదర్శకాలను సూచించింది.

'కాలేజీలో నాణ్యతాపరమైన విద్యను ఫీజు పెంపునకు కొలమానంగా తీసుకోవాలి. నాణ్యత కల్పించే భరోసా కాలేజీలో ఏ మేరకు ఉందో గుర్తించాలి. ఫ్యాకల్టీ, సరికొత్త మార్పులు, విద్యార్థి విజ్ఞానాన్ని పెంచేందుకు తీసుకొనే చర్యలను ప్రామాణికంగా తీసుకోవాలి.

' కాలేజీలో చదివే విద్యార్థుల పురోగతి ఎలా ఉంది? విద్యార్థులకు ఏ స్థాయిలో ప్రేరణ కల్పిస్తున్నారు? వారి హాజరు శాతం ఏ విధంగా ఉంది? ప్రతి విద్యాసంవత్సరంలో విద్యార్థుల పురోగతిలో మార్పు, ఎంత మందికి ఉద్యోగాలు వస్తున్నాయి? ఏ స్థాయి ఉద్యోగాలు వస్తున్నాయనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

' ముఖ ఆధారిత గుర్తింపు హాజరు విధానం, ఆధార్ అనుసంధాన చెల్లింపు పద్ధతుల్లాంటి ఆధునిక విధానాలను ఫీజుల పెంపునకు ప్రామాణికంగా తీసుకోవాలి. జమా ఖర్చులు సహా అన్ని విషయాల్లో పారదర్శకత, జవాబుదారీతనంలో కాలేజీ తీరును ఫీజు పెంపునకు ఒక అర్హతగా నిర్ణయించారు.

' నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) వంటి జాతీయ సంస్థలతోపాటు అంతర్జాతీయ సంస్థల నుంచి ర్యాంకులు పొందిన సంస్థలను ఫీజుల పెంపునకు కొలమానంగా తీసుకోవాలి.

' ప్రభుత్వం అందించే సాంకేతిక విద్యను ఏ మేరకు అనుసరిస్తున్నారు? దీన్ని ఆధారంగా చేసుకొని ఉన్నత ప్రమాణాలతో బోధన అందించే విధానాలను పరిశీలించాలి.

**ఈ ఏడాది పెంపు లేనట్టే!**

ఇంజనీరింగ్ సీట్ల భర్తీ ఇప్పటికే పూర్తవగా అంతర్గత స్లైడింగ్, అన్ని కాలేజీల్లో ఓరియంటేషన్ సైతం ముగిసింది. క్లాసులు కూడా పూర్తిస్థాయిలో మొదలవనున్నాయి. 2025%–%26 విద్యాసంవత్సరంలో చేరిన విద్యార్థులు పాత బ్లాక్ పీరియడ్‌లో ఉన్న ఫీజులే చెల్లించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎఫ్ఆర్‌సీ 160 కాలేజీల డాక్యుమెంట్లు, ఆడిట్ నివేదికలను పునఃపరిశీలించాలి. ఆ తర్వాత ఫీజులపై ఓ నిర్ణయానికి వచ్చి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి. అయితే ఆ నివేదికను ఆమోదిస్తూ ప్రభుత్వం ఫీజులు పెంచినా ఈ ఏడాదికి మాత్రం అవి అమలయ్యే అవకాశం కనిపించడంలేదు. ఫీజులపై ఆరు వారాల్లో తేల్చాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలోనే ఫీజులపై పునఃపరిశీలన చేపడుతున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.

## గతంలో తెలుగువారికి మద్దతిచ్చారా?

-మొదటిపేజీ తరువాయి


స్పీకర్‌గా తెలుగు వ్యక్తి జీఎంసీ బాలయోగిని పెట్టినప్పుడు కాంగ్రెస్ మద్దతు పలికిందా?' అని నిలదీశారు. కిషన్‌రెడ్డి గురువారం దిల్లీలో విలేకరులతో మాట్లాడారు. యూరియా ఇచ్చిన వారికి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతిస్తామని కేటీఆర్ చేసిన ప్రకటనను విలేకరులు ప్రస్తావించగా కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఆయన మద్దతు ఎవరు కోరారు? మాకు వారి మద్దతే అవసరం లేదు. రైతులకు యూరియా సరఫరా చేస్తున్నది కేంద్రమే తప్ప.. రాహుల్‌గాంధీ కానీ, రేవంత్‌రెడ్డి కానీ బయటి నుంచి తేవడం లేదు' అని ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతివ్వాలని అన్ని పార్టీలను కోరుతున్నప్పుడు భారాసను ఎందుకు అడగడం లేదు? అని విలేకరులు అడిగిన మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'అడుగుతాం.. కానీ యూరియా ఇస్తేనే మద్దతిస్తామనడం బాగాలేదు. ఇది చిన్నపిల్లలాటలా ఉండకూడదు' అని అన్నారు. అడ్డగోలు మాటల వల్లే యూరియా సమస్య: 'రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ కాంగ్రెస్ మంత్రులు రోజూ అడ్డగోలుగా మాట్లాడటం వల్లే.. కొందరు వ్యాపారులు అక్రమంగా నిల్వ చేస్తున్నారు. మరికొందరు దారి మళ్లిస్తున్నారు. అంతర్జాతీయంగా ఉన్న యుద్ధ వాతావరణం వల్ల కొంత సమస్య తలెత్తిన మాట వాస్తవమైనా.. కేంద్రం రాష్ట్రానికి అవసరమైనంత యూరియా సరఫరా చేసింది. ఈ ఏడాది 20 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా, గత ఏడాది మిగిలిన నిల్వలు, ఈ ఏడాది కొత్తగా పంపింది కలుపుకొని తెలంగాణకు ఇప్పటికే 20 లక్షల టన్నులు అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు మరో 2 లక్షల టన్నులు రాబోతోంది. కరైకల్ పోర్టు నుంచి 10 వేల టన్నులు తెలంగాణకు ఇవ్వాలని కేంద్రమంత్రి జేపీ నడ్డా ఆదేశించారు. ఇఫ్కో నుంచి 15 వేలు, క్రిభ్‌కో నుంచి 17500, ఆర్‌సీఎఫ్ నుంచి 7500, మంగళూరు ఫెర్టిలైజర్స్ నుంచి 2,500 టన్నుల యూరియా రాష్ట్రానికి రానుంది. విశాఖపట్నం, గంగవరం పోర్టులకు వచ్చే 35 వేల టన్నుల్లోనూ రాష్ట్రానికి వాటా వస్తుంది. మొత్తంగా 50 వేల టన్నులు రవాణాలో ఉంది. గతంలో మూతపడిన రామగుండం సహా 5 ఎరువుల కర్మాగారాలను మోదీ తెరిపించారు.

# బ్యాంకులపై.. భారీగా ఫిర్యాదులు!

భారతీయ బ్యాంకులకు కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దేశంలో అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఫిర్యాదులు అందుకోవడంలోనూ ముందుంది. ఈ విషయంలో ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో యాక్సిస్ బ్యాంక్ మొదటి స్థానంలో నిలిచింది. సేవల విషయంలో కొన్ని బ్యాంకులు స్వల్ప మెరుగుదలను చూపించినప్పటికీ మొత్తం ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా ఉంది. ఖాతాదారుల తమ సమస్యలను నివేదించేందుకు బ్యాంకులు అందుబాటులోకి తెచ్చిన వేదికలపైనే కాదు.. సేవల్లో విఫలమైతే సామాజిక మాధ్యమాల్లోనూ బ్యాంకులను ఎండగట్టేందుకు వెనకాడటం లేదు. డిజిటల్ ఎకానమీ మారుమూల పల్లెలకూ విస్తరిస్తుండడంతో బ్యాంకింగ్ సామాన్యులకూ చేరువైంది. బ్యాంకింగ్ విస్తృతితోపాటు అదే స్థాయిలో కస్టమర్లు సమస్యలనూ ఎదుర్కొంటున్నారు దీంతో బ్యాంకులకు అందుతున్న ఫిర్యాదులూ పెరుగుతున్నాయి. 2024%–%25 సంవత్సరానికిగాను బ్యాంకుల బిజినెస్ రెస్పాన్సిబిలిటీ, సస్టేనబిలిటీ రిపోర్ట్స్ (బీఆర్ఎస్ఆర్) ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

**ఎస్‌బీఐలో 29.8 లక్షలు**

అనధికారిక ఎలక్ట్రానిక్ డెబిట్ లావాదేవీలకు సంబంధించి వినియోగదారుల నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి 6.87 లక్షలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో మార్చి చివరి నాటికి 1.05 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. ఖాతాదారుడి అనుమతి లేకుండా మోసపూరితంగా బ్యాంక్ ఖాతా, డెబిట్/క్రెడిట్ కార్డు నుండి డబ్బు తీసుకోవడం, ఆన్ లైన్ కొనుగోళ్లు, ఇతర అనుమానాస్పద కార్యకలాపాలను అనధికార ఎలక్ట్రానిక్ డెబిట్ లావాదేవీలుగా పరిగణిస్తారు. ఇక రుణాల మంజూరుతో సహా ముఖ్యమైన సేవలను అందించడంలో జాప్యంపై 12,502బీ సైబర్ భద్రత, ముఖ్యమైన సేవల పంపిణీ మినహా ఇతర ఫిర్యాదుల విభాగం కింద 21.50 లక్షల కంప్లెయింట్లను బ్యాంకు అందుకుంది. అంత క్రితం ఏడాదిలో 'ఇతర' విభాగం కింద బ్యాంకుకి 24.02 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. మొత్తంగా అన్ని విభాగాల్లో కలిపి 29.8 లక్షల కంప్లెయింట్లు వస్తే పెండింగులో 1.2 లక్షలు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకుకి 11.39 లక్షలు, బ్యాంక్ ఆఫ్ బరోడాకు 5.34 లక్షల ఫిర్యాదులు వచ్చాయి.




**ప్రైవేటు బ్యాంకుల్లోనూ..**

2024%–%25లో యాక్సిస్ బ్యాంకు 5.90 లక్షల ఫిర్యాదులను అందుకుంది. వీటిలో మార్చి చివరి నాటికి 11,143 పెండింగ్‌లో ఉన్నాయి. 'ఇతర' విభాగంలో 76,111, ప్రకటనలకు సంబంధించి 12,744, అన్యాయమైన వాణిజ్య పద్ధతులను అవలంబించిందన్న ఆరోపణలపై 4,438 కంప్లెయింట్లు అందాయి. ' ఐసీఐసీఐ బ్యాంకుకి మొత్తం 5.34 లక్షల కంప్లెయింట్లు వచ్చాయి. వీటిలో మార్చి చివరి నాటికి 45,151 పరిష్కారానికి నోచుకోవాల్సి ఉంది. అంత క్రితం ఏడాది 3.46 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. అన్ని మార్గాలలో కస్టమర్ ఫిర్యాదులను స్వీకరించే విధానం మెరుగుపడిందని, ఫలితంగా సంఖ్య పెరిగిందని బ్యాంకు తెలిపింది.

' హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు 4.57 లక్షల ఫిర్యాదులను స్వీకరించింది. వీటిలో 16,306 పెండింగ్‌లో ఉన్నాయి. ఏడాది క్రితం 4.85 లక్షల కంప్లెయింట్లు వచ్చాయి.

**అంబుడ్స్‌మన్కూ..**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు (ఆర్‌బీఐ) చెందిన అంబుడ్స్‌మన్ కార్యాలయాలకు 2024%–%25లో వివిధ బ్యాంకుల ఖాతాదారుల నుంచి 2.96 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. అంత క్రితం ఆర్థిక సంవత్సరంలో వీటి సంఖ్య 2.93 లక్షలు. రుణాలు, అడ్వాన్సులు, డిజిటల్ బ్యాంకింగ్ ఉత్పత్తులకు సంబంధించిన కస్టమర్లు లేవనెత్తిన సాధారణ సమస్యలు వీటిలో ప్రధానంగా ఉన్నాయి. ఈ కంప్లెయింట్లలో ఎక్కువ భాగం బ్యాంకులపైనే ఉన్నాయి. ఆ తరువాతి స్థానంలో బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్‌సీలు), నాన్%–%బ్యాంక్ సిస్టమ్ పార్టిసిపెంట్స్, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలు ఉన్నాయి.

**సోషల్ మీడియాలో చురుగ్గా..**

సామాజిక మధ్యమాల్లో కస్టమర్ ఫిర్యాదులు, ప్రశ్నలకు పరిష్కారం, స్పందించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యంత చురుగ్గా ఉన్నాయని సోషల్ మీడియా రిసెర్చ్ సంస్థ 'సింప్లిఫై360' ఇటీవలి నివేదిక వెల్లడించింది. జూన్ 13%–%28 మధ్య తొమ్మిది ప్రముఖ బ్యాంకుల సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది.

' ఫేస్‌బుక్‌లో రోజుకు 3 పోస్టులతో ఎస్‌బీఐ అత్యంత చురుకైన బ్యాంకుగా నిలిచిందని ఈ నివేదిక వివరించింది.

' ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 45 శాతం, ఎస్‌బీఐ 41 శాతం ప్రశ్నలకు సమాధానం ఇచ్చాయి. యాక్సిస్, ఐసీఐసీఐ, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ 80 శాతం ప్రశ్నలను పరిష్కరించడంలో విఫలమయ్యాయి. ఫేస్‌బుక్‌లో ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకులు ఉత్తమ ప్రదర్శన కనబరిచాయి. కానీ ఇవి ఎక్స్‌లో పెద్దగా రాణించలేదు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎక్స్‌లో చాలా చురుకుగా ఉన్నప్పటికీ బ్యాంక్ తన ప్రయత్నాలకు పెద్దగా గుర్తింపు పొందలేదని నివేదిక వివరించింది.

# సింహం ఎప్పటికీ సింహమే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోటీలో పొత్తు అంశంపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని.. టీవీకే సింగిల్‌గానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారాయన. గురువారం సాయంత్రం మధురై పరపతిలో జరిగిన మానాడు వేదికగా.. నాలుగు లక్షల మంది అభిమానులు,పార్టీ కార్యకర్తల కోలాహలం నడుమ విజయ్ ప్రసంగించారు. టీవీకే భావజాల శత్రువు బీజేపీ రాజకీయ విరోధి డీఎంకే ఇందులో.. ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు. మాది స్వార్థపూరిత కూటమి కాదు. ఆత్మగౌరవ కూటమి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీ కి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి?. తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే టీవీకే తరఫున ప్రాధాన్యం ఇస్తాం. కచ్చతీవులకు శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తాం. తమిళ జాలర్లకు అప్పగిస్తాం. నీట్ రద్దు కోసం పోరాటం చేస్తాం.



రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. టీవీకే తరఫున రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపును తడతామన్నారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. ఈ క్రమంలో.. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అడవిలో సింహం అనేది ప్రత్యేకమైంది. అది గర్జిస్తే.. ఎనిమిది కిలోమీటర్ల దాకా వినిపిస్తుంది. అలాంటి సింహమే వేటాడేది. అడవిలో గుంటనక్కలెన్నో ఉంటాయి. కానీ, సింహం ఒక్కటే ఉంటుంది. అదే అడవికి రారాజు. సింహం ఎప్పటికీ సింహమే. ఇదే మన డిక్లరేషన్ అని సింగిల్ పోటీని మరోసారి విజయ్ ధృవీకరించారు. నా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా విమర్శలు వచ్చాయి. కానీ నేనేంటో మీకు బాగా తెలుసు. నేను వాటిని సీరియస్‌గా తీసుకోను. నేను తమిళనాడు ప్రజల మాట మాత్రమే వింటాను. చిన్న నవ్వుతో విమర్శలను పక్కన పెడతాను. మా స్వరం ఆపలేని స్వరం.. మా శక్తి ఆపలేని శక్తి. రాజకీయాల్లోకి రాక ముందు.. నేను రాజకీయాలకు రాలేనన్నారు. పార్టీ స్థాపించినప్పుడు, అది సరిపోదు, ప్రజలు ఓటు వేయరని అన్నారని విజయ్ గుర్తు చేసుకున్నారు. మదురైకి వచ్చినప్పుడు నాకు అలంగానల్లూరు జల్లికట్టు, మదురై మీనాక్షి అమ్మన్ గుర్తుకొస్తారు. ఈ గడ్డకు చెందిన కెప్టెన్ విజయకాంత్‌తో అనేక అనుభవాలు నాకున్నాయి. 1967, 1977 ఎన్నికల ఫలితాలు 2026లో పునరావృతం అవుతాయి. టీవీకే ఆ చరిత్రను తిరిగి రాస్తుంది అని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# మన రాకెట్‌లో.. మన వ్యోమగామి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.

ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు. అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ



మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం .. మన దేశం చేపట్టే అంతరిక్ష ప్రయోగాలకు ఉపయుక్తంగా ఉంటుందని శుక్లా పేర్కొన్నారు. గగన్‌యాన్‌తో పాటు భారతీయ అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టులో తన అభవనం కీలకం కానున్నట్లు చెప్పారు.తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని ఎలా గురుత్వాకర్షణలో ఉంచాలన్న విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# కొంప ముంచింది ఆ ఇద్దరే..
# 30 రోజులు జైల్లో ఉంటే నేతల పదవి ఊస్టింగ్..


**న్యూఢిల్లీ:** తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, కేంద్ర రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేలా కేంద్రం మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్రం ఈ వివాదాస్పద బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ఇద్దరు నేతలు కారణమని తెలుస్తోంది. ఇంతకీ ఎవరా ఇద్దరు? వాళ్లు ఏం నేరం చేశారు. గతేడాది ఢిల్లీ సీఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసులో జైలు శిక్షను అనుభవించారు. జైలు నుంచి పరిపాలన కొనసాగించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి సంగతి అటుంచితే.. లిక్కర్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ రాజీనామా చేయకపోవడంతో,తీవ్రమైన నేరాలకు పాల్పడి నెలకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రజాప్రతినిధుల్ని పదవుల్ని తొలగించేలా కేంద్రం చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ గతేడాది జూన్‌లో అరెస్టయ్యారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జైలు శిక్షను అనుభవించారు. జైలు శిక్షను అనుభవించే సమయం లో సీఎం పదవికి రాజీనామా చేయలేదు.ఆ సమయంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. కానీ ఆ



సమయంలో చట్టాన్ని ప్రవేశపెడితే ప్రతిపక్షాలపై కేంద్రం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని అపవాదు వస్తుందనే ఉద్దేశ్యంతో వేచి చూసి ధోరణిని అవలంభించింది. కొంత కాలం తర్వాత జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడంతో వివాదాస్పద చట్టం మరుగున పడింది. మళ్లీ ఇన్నాళ్లకు అదే చట్టాన్ని అమలు చేసేలా లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది కేంద్రం కేంద్రం ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రేరేపించిన మరో కేసు తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ కేసు. డీఎంకే పార్టీలో నాలుగు సార్లు సెంథిల్ బాలాజీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళనాడు మాజీ రవాణాశాఖ మంత్రి, ఉద్యోగాల పేరుతో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. 2023లో ఆయనను అరెస్ట్ చేసింది. దాదాపు 14 నెలలు జైల్లో ఉన్న తర్వాత 2024 సెప్టెంబర్ 26న బెయిల్ మంజూరైంది. సెంథిల్ బాలాజీ అరెస్టయి జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలో ఎలాంటి శాఖ లేకపోయినా మంత్రిగా కొనసాగారు. ఇదే విషయంలో మద్రాస్ హైకోర్టు బాలాజీపై తీవ్ర విమర్శలు చేసింది. శాఖ లేకుండా మంత్రిగా కొనసాగడం అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులు ఉత్పన్నం కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. బెయిల్ తర్వాత అన్నాడీఎంకేలో చేరి సెంథిల్ బాలాజీ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై సుప్రీం కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. బెయిల్ ఇచ్చిన మరుసటి రోజు మీరు మంత్రిగా ప్రమాణం చేశారు. ఇప్పుడు సీనియర్ కేబినెట్ మంత్రిగా ఉన్నారు. సాక్షులు ప్రభావితం అవుతారనే అభిప్రాయం రావచ్చు'అని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలా తప్పులు చేసి 30రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు కోల్పోయేలా బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేసినట్లు సమాచారం.

# లోక్‌సభ నిరవధిక వాయిదా.. ప్రతిపక్ష నేతలపై స్పీకర్ ఫైర్

**ఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు. విపక్షాల వల్లే ఈసారి సభ సరిగా జరగలేదని ఆయన అన్నారు. ఇక రాజ్యసభ ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా,



కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది.

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



న్యూఢిల్లీ: కొంతకాలంగా ఓట్ చోరీ అంశంపై అటు ఈసీనీ, ఇటు కేంద్రాన్ని విమర్శిస్తున్న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలో అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించినట్లు తెలుస్తోంది. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా టీ బ్రేక్‌లో ఎన్డీఏ నేతలతో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్‌లో యువత టాలెంట్‌కు కొదవలేదు. చాలామంది యువ కాంగ్రెస్ నాయకుల్లో మంచి టాలెంట్ ఉంది. యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు. దాన్ని రాహుల్ గాంధీనే కల్పించడం లేదు. రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు. ఇది " కుటుంబ అభద్రతాభావం" అయి ఉండొచ్చు' అని ఎన్డీఏ నేతలతో మోదీ వ్యాఖ్యానించినట్లు సమాచారం. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు.

## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్




భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుందని గడ్కరీ వివరించారు. హైడ్రోజన్ రోడ్డు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా రైల్వే, విమానయాన రంగంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. రైళ్లు హైడ్రోజన్‌తో నడుస్తాయని.. విమానాలు హైడ్రోజన్‌తోనే ఎగురుతాయన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుందన్నారు. భారతదేశం ఇటీవల జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమేకర్‌గా అవతరించింది. అమెరికా ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.78 లక్షల కోట్లు, చైనా విలువ రూ.49 లక్షల కోట్లు. భారతదేశం విలువ రూ.22 లక్షల కోట్లు అని గడ్కరీ చెప్పారు. కొద్దిరోజుల కిందట మెర్సిడెస్ గ్లోబల్ ఛైర్మన్ కంపెనీ భారతదేశంలో ఎలక్ట్రిక్ మెర్సిడెస్ కార్లను తయారు చేస్తుందని తనతో చెప్పారని ఆయన అన్నారు. విద్యుత్, బయో ఇంధనం, హైడ్రోజన్ టెక్నాలజీని పెద్ద ఎత్తున అవలంబిస్తే, భారతదేశం కార్బన్ న్యూట్రాలిటీ వైపు వేగంగా అడుగులు వేయడమే కాకుండా ఉద్యోగాలను సృష్టించడం, పర్యావరణాన్ని కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని గడ్కరీ చెప్పారు. నేడు హైడ్రోజన్ ధర కిలోకు 5-6 డాలర్లు ఉందని గడ్కరీ చెప్పారు. కానీ, దాన్ని కిలోకు డాలర్‌కు తగ్గిస్తే భారతదేశం చమురు ఉత్పత్తి చేసే దేశాల హోదాను కూడా సాధించగలదన్నారు. దాంతో భారతదేశాన్ని ఇంధన దిగుమతి చేసుకునే దేశం నుంచి ఇంధన ఎగుమతి చేసే దేశంగా మార్చవచ్చన్నారు. హైడ్రోజన్‌ను స్వీకరించడంలో అతిపెద్ద సమస్య ఫిల్లింగ్ స్టేషన్లు, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయడమేనన్నారు. ఈ రంగాల్లో వెంటనే, పెద్ద ఎత్తున పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## భర్తపై ఆధారపడనని భార్య చెప్పొద్దు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** పెళ్లి అంటే ఒక్కటిగా కలిసి జీవించడం అని, ఒకరిమీద ఒకరు ఆధారపడకుండా.. వ్యక్తిగతంగా జీవించడం కాదు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. వేర్వేరుగా జీవిస్తున్న భార్యాభర్తల కేసులో ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పెళ్లి చేసుకున్న జంట.. భాగస్వామి మీద ఆధారపడకుండా, వ్యక్తిగతంగా ఉంటానని చెప్పడం సరికాదు అని కోర్టు తెలిపింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా జీవించాలనుకుంటే, అప్పుడు వాళ్లు వైవాహిక బంధంలోకి వెళ్లకూడదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీవీ నాగరత్న, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వివాహ బంధం కొనసాగుతున్న సమయంలోనే.. వ్యక్తిగతంగా జీవిస్తామని.. భార్య కానీ, భర్త కానీ చెప్పడం కుదరదు అని కోర్టు చెప్పింది. ఈ విషయంలో కోర్టు చాలా స్పష్టంగా ఉందని, పెళ్లి అంటే కలిసి జీవించడం అని ధర్మాసనం అభిప్రాయపడింది. పెళ్లి అంటే ఇద్దరు వ్యక్తులు, రెండు ఆత్మలు ఏకం కావడం అని, మీరెలా వ్యక్తిగతంగా ఉండగలరని కోర్టు ప్రశ్నించింది. పెళ్లి చేసుకున్న జంట.. వ్యక్తిగతంగా జీవిస్తానని చెప్పడం అసాధ్యమని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ ఆ జంట ఒక్కటైతే, మేం సంతోషంగా ఉంటామని, ఎందుకంటే వాళ్ల పిల్లలు ఇంకా చిన్నవయసులోనే ఉన్నారని కోర్టు చెప్పింది. గూడు చెదిరిన ఇంట్లో ఎలా ఆ పిల్లలు ఉంటారని, దీంట్లో వాళ్ల తప్పు ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఇద్దరూ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి భార్యాభర్తల మధ్య ఏదో ఒక రకమైన వివాదం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. భర్త సింగపూర్‌లో ఉంటున్నాడు. ఆ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సింగపూర్ వెళ్లేందుకు భార్య ఇష్టపడం లేదు. సింగపూర్‌లో తన భర్త ప్రవర్తన సరిగా లేదని ఆమె కోర్టుకు చెప్పింది. ఆ సమయంలో కోర్టు ఆమెను కొన్ని ప్రశ్నలు వేసింది. పిల్లల పేరిట కొంత అమౌంట్ డిపాజిట్ చేయాలని భర్తకు కోర్టు సూచన చేయగా, అయితే తాను ఎవరిపై ఆధారపడడానికి ఇష్టంగా లేనట్లు భార్య చెప్పింది. ఆ సమయంలో జస్టిస్ నాగరత్న స్పందిస్తూ మీరలా మాట్లాడకూడదని, ఒకసారి పెళ్లి అయితే, మీరు భావోద్వేగంగా, మరే రీతిలో అయినా భర్తపై ఆధారపడుతారని, ఆర్థికంగా కాకపోవచ్చు అని అన్నారు. నేను ఎవరి మీద ఆధారపడను అని చెప్పవద్దు అని, అలాంటప్పుడు ఎందుకు పెళ్లి చేసుకున్నారని జస్టిస్ నాగరత్న అడిగారు. నేను పాత కాలం మనిషినే కావొచ్చు, కానీ భర్తపై ఆధారపడను అని ఏ భార్య కూడా చెప్పవద్దు అని అన్నారు. మీరంతా చదువుకున్నవాళ్లు, సమస్యను మీరే పరిష్కరించుకోవాలని జస్టిస్ తెలిపారు.

# సంపాదకీయం

## ఏఐ..సమస్యనా? పరిష్కారమా?

'చాట్ జీపీటీలో అడిగే ప్రతి ప్రశ్నకు ఒక చుక్క నీరు ఖర్చవుతుంది'.. ఇటీవల ఒక సమావేశంలో ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన మాటలివి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు చాట్ జీపీటీకి 2.5 బిలియన్లు.. అంటే 250 కోట్ల క్వరీస్ వస్తాయి. ఈ లెక్కన తీసు కున్నా.. ప్రతి రోజు లక్షల లీటర్ల నీరు ఒక్క చాట్ జీపీటీ వంటి ఏఐకు అవసరం. అయితే ఇది సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన అతి తక్కువ లెక్క మాత్రమే. దీనికి పది రెట్లు ఎక్కువ నీరు ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ ప్రకారం చూసుకున్నా.. ఏఐ వల్ల మనుషుల ఉద్యోగం, ఉపాధి మీద ప్రభావం పడడమే కాదు.. భూమిపై పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతున్నది. గ్లోబల్ వార్మింగ్ కు ఇది కారణమవుతున్నది. అయితే ఏఐ వల్ల నష్టాలను పక్కనపెడితే.. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య, వాతావరణ మార్పుల అంచనా, ఖగోళ పరిశోధన రంగాలు ఏఐ వల్ల దూసుకుపోతున్నాయి. క్యాన్సర్ వంటి రోగాలు పూర్తిస్థాయిలో నయమయ్యేలా సమీప భవిష్యత్తులో వ్యాక్సిన్, మందులు ఏఐ వల్ల సాధ్యమయ్యే అవకాశాలున్నాయి. విద్యారంగంలోనూ సమూల మార్పులు చోటుచేసుకో నున్నాయి. ఈ నేపథ్యంలో అనేకసమస్యలకు, రోగాలకు పరిష్కారమార్గాలు చూపుతున్న ఏఐ.. తన వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యకు కూడా పరిష్కారం వెతికే ప్రయత్నం చేయాలి. ఆయా కంపెనీలు ముందుగా అటువైపు దృష్టిసారించాలి. ఏఐ వెనక ఊహించని విధ్వంసం జరుగుతున్నదని అనేక మంది పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాట్ జీపీటీ (ఓపెన్ ఏఐ), గ్రోక్ (ఎక్స్), జెమినీ (గూగుల్), డీప్ సీక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), మెటా, ఎన్‌విడియా, ఇంటెల్, సిస్కో, ఎక్స్ వంటి కంపెనీలు ఏఐని అభివఅద్ధి చేస్తూ వినియోగంలోకి తీసుకువస్తున్నాయి. ఇంకా అనేక కంపెనీలు ఈ రంగంలో తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్ని స్తున్నాయి. అయితే ఏఐ కోసం ఇలాంటి కంపెనీలకు డేటా సెంటర్లు అత్యంత ప్రాముఖ్యం కలిగి ఉంటాయి. ఏఐ విస్తృత వినియోగం వల్ల ఈ డేటా సెంటర్లలో ఉండే సర్వర్లు, సూపర్ కంప్యూటర్లు నిరంతరం వేడెక్కుతాయి. వీటిని చల్లబర్చ డానికి ప్రతి రోజు కోట్లలీటర్ల నీరు అవసరమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు ప్రస్తుతం 560 బిలియన్ లీటర్ల నీటిని వినియో గిస్తున్నాయి. సమీప భవిష్యత్తులో ఇది 1200 బిలియన్ లీటర్లకు పెరగవచ్చు. ఒక సాధారణ డేటా సెంటర్ రోజుకు 5 మిలియన్ గ్యాలన్ల నీటిని వాడుతుంది. ఇది 10వేల నుండి 50వేల మంది నివసించే ఒక పట్టణ ప్రజల నీటి వినియోగానికి సమానం. 2027 నాటికి ఏఐ కోసం 6.6 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు 2022లోనే 580 బిలియన్ గ్యాలన్ల నీటిని వాడాయి. ఈ నేపథ్యంలో ఏఐ కంపెనీలు వినియోగించే డేటా సెంటర్లు ఉన్న అమెరికా, ఐరోపా, సింగపూర్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో నీటి కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. ఏఐకి నీటి కేటాయింపులు చేస్తుండడంతో స్థానిక ప్రజల తాగునీరు, వ్యవసాయ అవసరాలకు కేటాయింపులు తగ్గుతున్నా యనే విమర్శలు వస్తున్నాయి. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలు లాంగ్ ఏఐ మోడల్స్ శిక్షణ కోసం వేలకొద్దీ గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో విపరీత మైన విద్యుత్ ఖర్చవుతుంది. 2023లో యూఎస్ లోని డేటా సెంటర్లు ఆ దేశ వినియోగంలో ఉన్న విద్యుత్ లో 4.4శాతం కరెంట్ ను వాడాయి. 2028 నాటికి ఇది పన్నెండు శాతానికి పెరిగే అవకాశముంది. అయితే ఆ విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించే బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాల వల్ల వందల టన్నుల కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయి. ఏఐ కోసం వినియోగించే చిప్ ల వల్ల కూడా పర్యావరణానికి హాని ఏర్పడుతున్నది. చిప్‌ల తయారీ కోసం వేల గ్యాలన్ల శుద్ధి చేసిన నీరు అవసరం. అంతేకాకుండా సిలికాన్, బంగారం, ప్లాటినం వంటి ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయడానికి భారీగా మైనింగ్ చేయాల్సి ఉంటుంది. దీనికోసం అడవులను నిర్మూ లిస్తున్నారు. భూమి సైతం కోతకు గురవుతున్నది. అంతేకాకుండా పాడైపోయాక ఆ చిప్‌లను పారేస్తుండడం వల్ల పర్యావరణానికి మరింత నష్టం జరుగుతున్నది. అనేక రంగాల్లోని క్లిష్టమైన సమస్యలకు పరిష్కార మార్గాలు వెతుకుతున్న ఏఐ.. ముందుగా తన వల్ల జరిగే పర్యావరణ హననానికి పరిష్కారాన్ని వెతకాలి. సౌర, పవన శక్తి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించే ఏఐ అల్గారిథమ్స్‌ను రూపొందించు కోవాలి. తమ కంపెనీల వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని ముందుగా ఈ కంపెనీలు ప్రజలకు వివరించాలి. ప్రజలు కూడా ఏఐ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అనవసర ప్రశ్నలకు, ఏఐలో హలో, హాయ్, ధన్యవాదాలు వంటి పదాలకు దూరంగా ఉండాలి. ఏఐ వల్ల అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతున్నాయనుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే.. ప్రపంచం ముందు పర్యావరణానికి సంబంధించి మరో పెద్ద సమస్య ఏర్పడే ప్రమాదముంది.

# అసమాన కలం యోధుడు




పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగడంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్థ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగష్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

# నిజాం పాలనలో హిందూ పోలీస్ కమిషనర్



పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 – జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాలపాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాస్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్‌పెక్టర్)గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్థత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్స్ యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతి గృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తి లోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాష పట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పద్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

# గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

కమిషనర్ హేమంత్ బోర?దే...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఈ నెలలో జరగనున్న గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?దే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ వారితో మరియు జోనల్ కి సంబంధించిన అధికారులతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి గణేష్ ప్రిపరేడెన్స్ మీటింగ్ నిర్వహించి మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం చెరువు, సాకి చెరువు, గంగారం చెరువు, గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం భ్రపరచాలని ఆయా విభాగాల నడుమ ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని, వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం , పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మరియు మెంబర్లు ఉన్నారు.





## ఈనెల 25న ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగే బీసీల సత్యాగ్రహదీక్షను విజయవంతం చేయాలి..

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఈ నెల 25న జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగే బీసీ సత్యాగ్రహ దీక్ష సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీల సత్యాగ్రహ దీక్షను వెనుకబడిన తరగతుల ప్రజలు హాజరై మన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. బీసీలంతా ఐక్యమని ఒక్క గళమై గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు. కావున ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని అన్నారు కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొంతిపోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సర్వీస్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం రాజేష్, రజక సంఘం కిషోర్, ముదిరాజ్ సంఘం రాజు, మరియు బిసి నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకి బోనమెత్తిన మహిళలు



**చిట్యాల, ఆగష్టు 21( ప్రభాత సూర్య):** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల మహోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా, అమ్మవారికి మహిళలు బోనం ఎత్తుకుని వచ్చి అమ్మవారికి సమర్పించడం అక్కడున్నవారిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ బోనాలు తెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దంగా భక్తి భావం కలిగి ఆకట్టుకున్నాయి.

## విశాల భారతిలో ఘనంగా బోనోత్సవాలు



**చౌటుప్పల్.ఆగస్టు 21. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం లో శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చే నిర్వహించబడుతున్న విశాలా భారతి హైస్కూల్లో గురువారం అంగరంగ వైభవంగా,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా బోనోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో అలరించారు. బాలికలు బోనాలను నెత్తినెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి, వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దత్తత తీసుకున్న విద్యార్థి

భరత్ చంద్ర కి హార్దిక సహాయం అందజేసిన- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 21( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామంలో గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకున్న విద్యార్థి భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లి వారి యొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. హాలో భరత్ చంద్రా చారి ఎలా ఉన్నావ్ , నీ ఆరోగ్యం ఎలా ఉందని,టైం కి తింటున్నావా లేదా , మీ అమ్మ, చెల్లి ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగారు. నీకు నచ్చిన కాలేజీ,నీకు నచ్చిన గ్రూప్ లో జాయిన్ చేశా సబ్జెక్టులు అర్థమవుతున్నాయా ఎలా ఉందని స్టడీ బాగా చదువుతున్నావా అని భరత్ చారి ని అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా నేను సహాయం చేస్తాను నీకు ఎం కావాలి అన్న నాకు ఫోన్ చేయ్ అని భరత్ చారి కి కలెక్టర్ చెప్పాడం జరిగింది. నువ్వు చేయాల్సింది ఒకటే బాగా చదివి నువ్వు కోరుకున్న విధంగా ఎస్ ఐ కావాలి అని ఆకాంక్షిస్తున్నాను. ఈ నెల రోజులకు కావాల్సిన ఇంటి సామగ్రి, ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు భరత్ చంద్ర కి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి





-వేద ఎలక్ట్రికల్ ఎంటర్ప్రైజెస్,ఎస్.ఆర్ మొబైల్ షాప్ లు ప్రారంభం...

-మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.ఆగస్టు 21. ప్రభాత సూర్య :** యువత స్వయం ఉపాధితో, స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేద ఎలక్ట్రికల్ ఎంటర్ప్రైజెస్, వలిగొండ రోడ్డులో ఎస్.ఆర్ మొబైల్ షాప్ ల ప్రారంభోత్సవ పాల్ రెడ్డి పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... యువత తమకు నచ్చిన, అనుభవమున్న రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని, కుటుంబాలకు అండగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యాడ సైదులు గౌడ్, బాబా షరీఫ్, సందగళ్ల విజయ సతీష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి,చెన్నగొని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ మండలంలో ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు

గట్టుప్పల్ మండలంలో ముత్యాలమ్మ బోనాలు ఎంతో ఆడంబరంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు తెలంగాణ సంప్రదాయ బోనాల పండుగలో భాగంగా ముత్యాలమ్మకు భక్తులు బోనాలు సమర్పించి, గ్రామ దేవతను కొలుచారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి ముత్యాలమ్మ గుడికి చేరుకున్నారు. ఆకర్షణగా నిలిచాయి గ్రామంలో బోనాల సందర్భంగా అద్భుతమైన అలంకరణలు, వెలుగులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు బంధుమిత్రులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# గాడి తప్పుతున్న విద్యాశాఖ

ఆదిలాబాద్



విద్యాశాఖ గాడి తప్పుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, అధికారుల ప ట్టింపులేమి వెరసీ ఆ శాఖపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏడేళ్లుగా రెగ్యులర్ డీఈవో లేకపోవడంతో ఉద్యోగులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వం ఇటీవల ఐఏ ఎస్ అధికారికి ఇన్‌చార్జి డీఈవో బాధ్యతలు అప్పగించింది. ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహిస్తున్న ఖుష్బూగుప్తాకు ఇప్పటికే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి అదనపు బాధ్యతలు సైతం ఉన్నాయి. నాలుగు కీలక బాధ్యతలు ఉండడంతో విద్యాశాఖపై ఫోకస్ పెట్ట డం లేదని తెలుస్తోంది. ఈనెల 5న బాధ్యతలు స్వీకరించగా, ఇప్పటివరకు కనీసం కార్యాలయాన్ని సైతం సందర్శించకపోవడం గమనార్హం.

**ఏడేళ్లుగా ఇన్‌చార్జీలే..**

2018 నుంచి జిల్లాకు ఇన్‌చార్జి డీఈవోలతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోతున్నాయి. సర్కారు బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేద నే విమర్శలున్నాయి. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, కొందరు గురువులు వి ద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించడం, తోటి ఉపాధ్యాయులతో గొడవలు పడటం, ఇష్టానుసారంగా విధులకు హాజరుకావడం, పాఠశాల నిధులు కాజేయడం, కార్యాలయ ఉద్యోగులు పలువురు అక్రమాలకు పాల్పడటం వంటివి చోటు చేసుకుంటున్నాయి. పర్యవేక్షణ కొరవడడంతోనే ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. 2018లో రెగ్యులర్ డీఈవోగా జనార్దన్ ఉండగా, ఆయనను సరెండ్ చేశారు. ఆ తర్వాత డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ రెడ్డి, నిర్మల్ ఏడీగా పనిచేసిన ప్రణీత ఇన్‌చార్జి డీఈవోలుగా వ్యవహరించారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఏప్రిల్ నుంచి జూలై వరకు ఇన్‌చార్జి డీఈవోగా పనిచేశారు. ఈనెల 1న ఆయనను విధులను తప్పించి ఐటీడీఏ పీవోకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఉట్నూర్‌లోనే బా ధ్యతలు స్వీకరించిన సదరు అధికారి ఇప్పటివరకు జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయాన్ని సందర్శించకపోవడం గమనార్హం.

**ఉట్నూర్‌కే ఫైల్స్..**

జిల్లా విద్యాశాఖకు సంబంధించిన ఫైల్స్‌ను ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు ఉట్నూర్‌కు తీసుకెళ్తున్నా రు. ఐటీడీఏ పీవోగా ఉన్న ఇన్‌చార్జి డీఈవో అక్కడే ఉండడంతో వారి వద్దకే ఫైళ్లను తీసుకెళ్తున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అలాగే విద్యాశాఖ నుంచి విడుదలయ్యే ప్రకటనలు, ఇతర ఉత్తర్వులు, ఫైళ్లపై సంతకాల కోసం తరచూ వెళ్లాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

## పోచమ్మ ఆలయంలో నూతన మైక్ సెట్ ను అందించిన పర్వత సతీష్ కుమార్, సంధ్యారాణి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామక్రిష్ణ నగర్ పోచమ్మ ఆలయంలో వెంకటేశ్వర్ నగర్ కు చెందిన పర్వత సతీష్ కుమార్, సతీమణి సంధ్యారాణి కుమార్తె పర్వత నిఖిల మానస పటేల్ జన్మదినం సందర్భంగా నూతన నూతన మైక్ సెట్ ను అందించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్వాల్ మదు, ప్రధాన కార్యదర్శి వల్లం గిరి, మధుసూదన్, కోశాధికారి తలారి రాజు, లద్దిపీర్ల రవికాంత్ గౌడ్ అధ్వర్యంలో అడిగిన వెంటనే డొనేట్ చెసిన దాతకు వారందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బత్తుల రాంనర్సయ్య, కోడే చంద్రశేఖర్, డిజే నవీన్, సుంకరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 21( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మండలం కృష్ణయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, భూపని బలరాం చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్, కొండ నవీన్ గౌడ్, సికిల మెట్ల సాయి, ఏనుగు శివ, రాచకొండ అంజయ్య, భూపని సంజీవ, భూపతి శంకరయ్య, మెట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలులి



**ప్రభాత సూర్య మర్రిగూడ :** వట్టిపల్లి గ్రామంలో గురువారం రోజున శివశతుల తోటి కులమత బేధం లేకుండా అందరూ కలిసి ఘనంగా ముత్యాలమ్మ బోనాలు తీయడం జరిగింది పాడిపంటలు వ్యవసాయం సమృద్ధిగా జరిగి సకాలంలో వర్షాలు కురిసి రైతన్నల ఇంట్లో పాడిపంటలు పండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి గ్రామ ప్రజలను తల్లి దీవెనలతో చల్లగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం



ధర్మ సమాజ్ పార్టీ మండల కార్యదర్శి బరిగేల అజయ్ వాళ్ల నానమ్మ గారి పార్థివ దేహానికి పూలమాలవేసి అంతిమ యాత్ర లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఇంచార్జ్ లింగస్వామి, నారాయణపూర్ మండల్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సురేష్,కిరణ్, సందీప్,గణేష్. గట్టుపల్ మండల్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మారయ్య,నవీన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాలమ్మ పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ధర్మసామాజ్ పార్టీ నాయకులు



నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం తెరట్ పల్లి గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ గట్టుప్పల మండల కార్యదర్శి గారి నాయనమ్మ , బరిగల సాలమ్మ గా రి అంతిమయాత్రలో పాల్గొన్న భువనగిరి కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి కొంగరి లింగ స్వామి మహారాజ్ మరియు నారాయణపురం మండలం డిఎస్పి ముఖ్య నాయకులు మరియు గట్టుప్పల్ ధర్మసమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి మారయ్య మహారాజ్ గట్టుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు గారు ముఖ్య అతిథి బరిగల దుర్గాప్రసాద్ మహారాజ్ రాష్ట్ర కార్యదర్శి పాల్గొనడం జరిగింది

# బడి అంటే గుడి లాంటిది, గ్రామంలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుంది కానీ ఊరందరి గుడి బడి మాత్రమే

భగవంతుడి ఆశీర్వాదంతో ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవ చేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయలేకపోవడం నా దృష్టిలో నేరం

ప్రతి ఒక్కరు కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేయాలి

పేదవాడికి సహాయం చేయాలనే సామాజిక బాధ్యత ఉన్నప్పుడే సమాజంలో పేదరికం ఉండదు

ప్రతి మండల కేంద్రంలో మొదటి విడతగా ఏడు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తా

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదు

గట్టుప్పల్ లో సరస్వతి శిశు మందిర్ భవన ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**గట్టుప్పల్, ఆగస్టు21( ప్రభాత సూర్య )** మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. సరస్వతి శిశు మందిర్ భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు... ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే తపన ఉండాలని కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు.. భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు... సహాయం చేయాలంటే వందల కోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలి అన్నారు.. ధనవంతులు, మేధావులు, చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవన్నారు... బడి అంటే గుడి లాంటిదని గ్రామాలలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుందని కానీ ఊరందరి గుడి బడి అన్నారు... మొదటి విడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం ద్వారా కొందరు వ్యక్తుల సహాయ సహకారాల ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు....

## నేడు బందుకు వ్యాపారస్తులు సహకరించాలి




**మద్దూర్ ఆగస్టు 21 ప్రమాద వార్త** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నేడు ఓ ఈ జెఎసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు బందుకు మద్దూరు మండల వ్యాపారస్తులు సహకరించాలని మద్దూరు వ్యాపార సంఘం నాయకులు గురువారం రోజు మద్దూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణలో మార్వాడి అరాచకం ఎక్కువ కావడంతో వలన ఊరుకునే స్థాయిలో ఎవరు లేరని సందర్భంగా వారన్నారు. ఉదయం 10 గంటలకు ర్యాలీతోని మొదలుకొని పాత బస్టాండ్ దగ్గర కర్ణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంఘం నాయకులు నందుచారి. ప్రశాంత్ పటేల్. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక పాఠశాలకు సౌండ్ బాక్స్,బీరువాలు అందజేత



**చౌటుప్పల్,ఆగస్ట్ 21,ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణం బిసి కాలనిలోని ప్రాధమిక పాఠశాలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ సహకారంతో చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ జె స్వప్న రెండు బీరువాలు, సౌండ్ బాక్స్ లను వారి చేతుల మీదుగా గురువారం పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నె శివ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహాయం చేయడం అభినంద నీయమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్ష వర్ధన్ రెడ్డి పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయురాలు ప్రభావతి, దుర్గాబాయి, పాల్గొన్నారు.

## ఓల్డ్ హాపిజ్ పేట్ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** గురువారం రోజు ఓల్డ్ హఫీజ్ పేట్ గ్రామము లోని శివాలయంలో నిమ్మల లక్ష్మి నరహరి పటేల్ దంపతుల చేతులమీదుగా శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణం మహోత్సవం లో అన్నదాన కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆలయం లో వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మనీకిరణ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజారాం, అభిలాష్, సాయి తదితరులతో భక్త మహాశయులు, పాల్గొన్నారు.

## డ్యూడెనల్ పర్ఫోరేషన్ రోగి ప్రాణాలను కాపాడిన

మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్య బృందం



**నల్గొండ ఆగస్టు 21 ప్రభాత సూర్య** డ్యూడెనల్‌జి పర్ఫొరేషన్ అనేది డ్యూడెనమ్ గోడలో కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో ఒ రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. దీని వల్ల ప్రేగులోని పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్ వస్తుంది. చాలా సందర్భాల్లో డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుంది మరియు ఎక్స్‌రే లేదా సీటీ స్కాన్‌లో కడుపులో గ్యాస్ కనిపించడం ద్వారా సులభంగా గుర్తించబడుతుంది. అయితే, అరుదైన సందర్భాల్లో, ఈ పర్ఫొరేషన్ కాలేయం లేదా ఓమెంటం వంటి చుట్టూ ఉన్న నిర్మాణాల కింద దాగి ఉండవచ్చు. దీని వల్ల గుర్తించడం కష్టమవుతుంది, చికిత్స ఆలస్యమవుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే, డ్యూడెనల్ పర్ఫొరేషన్ విస్తృతమైన ఇన్ఫెక్షన్, సెప్సిస్, మల్టీ-ఆర్గాన్ ఫెయిల్యూర్ వంటి కారణాలతో మరణానికి దారి తీస్తుంది. అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటెరాలజీ సర్జరీ ఆశాకిరణం హైదరాబాద్ – మలక్ పేట, యశోద హాస్పిటల్స్ అద్భుతమైన వైద్య పరిజ్ఞానం మరియు శస్త్రచికిత్సా నైపుణ్యంతో, హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం ఒక అరుదైన దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును విజయవంతంగా గుర్తించి, 22 సంవత్సరాల యువ రోగి ప్రాణాలను కాపాడింది. మర్రిగూడ, తెలంగాణకు చెందిన బుర్రా రంజిత్ అనే రోగి మూడు రోజులుగా కడుపు ఉబ్బరం, జ్వరం, విరేచనాలతో బాధపడుతూ, ఇతర స్థానిక ఆసుపత్రుల్లో ఆక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్, పైలోనెఫ్రైటిస్, పారాలిటిక్ ఐలియస్ అనుమానాలతో చికిత్స పొందుతున్నాడు. శ్వాసలో ఇబ్బంది పెరగడంతో, అతన్ని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. పరీక్షలో రోగి అప్రమత్తంగా, ఆరోగ్యకరంగా కనిపించాడు. ప్రాణాధార రేటు 28 సార్లు/నిమిషం. కడుపు పరీక్షలో అన్ని భాగాల్లోనూ ఉబ్బరం, నొప్పి కనిపించింది. కనిపించినప్పటికీ నిర్ధారణ ఆపరేషన్‌లో పర్ఫొరేషన్ కాలేయ మూలమొంచు మరియు ఓమెంటం కింద దాగి ఉండి, స్థానిక బిలియరీ పెరిటోనిటిస్‌కు కారణమైంది. శుద్ధి (లావేజ్) చేసిన తరువాత, పెడికిల్డ్ ఓమెంటల్ పాచ్ తో రంధ్రాన్ని మూసి, ఆపరేషన్ తరువాత లీక్ వచ్చే ప్రమాదం ఉన్నందున ఫీడింగ్ జెజునోస్టమీ ఏర్పాటు చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకున్నాడు ఒ మొదటి రోజుకే వెంటిలేటర్ నుంచి బయటపడ్డాడు, రెండవ రోజుకే నడిచాడు, మూడవ రోజు నుండి ద్వారా ఆహారం మొదలుపెట్టాడు. నాలుగో రోజు డ్రైన్‌తో డిశ్చార్జ్ అయ్యాడు, వారం తరువాత మౌఖిక ఆహారం ప్రారంభించాడు, మరో రెండు రోజుల తరువాత డ్రైన్ తొలగించబడింది, ఆరు వారాల తరువాత తొలగించారు. “ఈ కేసు సవాలుతో కూడినది, ఎందుకంటే పర్ఫొరేషన్ దాగి ఉండి, సాధారణ రేడియాలజీ లక్షణాలు కనిపించలేదు. సకాలంలో ఇమేజింగ్, ఖచ్చితమైన నిర్ధారణ, సమన్వయపూర్వక శస్త్రచికిత్స రోగి ప్రాణాలను కాపాడటంలో కీలకం అయ్యాయి. రోగి తిరిగి ఆరోగ్యాన్ని పొందినందుకు ఆనందంగా ఉంది” అని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రి ఎంటిరాలజీ వైద్య నిపుణులు డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటో పాంక్రియాటో బిలియరీ సర్జన్ తెలిపారు. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

## ఘనంగా తెరాస నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా బంజారా హిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో క్యాన్సర్ వ్యాధి బాధితులకు వారి 250 కుటుంబాలకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ ఆయురారోగ్య లతో అష్ట ఐశ్వర్య లతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఇందులో పలువురు విద్యార్థి నాయకులు జోగు కిరణ్, కట్ట శ్రీనివాస్, వై. రాజు, ఏ. దుర్గ ప్రసాద్, మణికంఠ, కే. వెంకట్, బబ్లు, భరత్, లోకేష్, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నివ్య హాస్పిటల్ ను ప్రారంభించిన ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్.ఆగస్టు 21. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన నివ్య హాస్పిటల్ ను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పాక చిరంజీవి, చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ ఎంపిటిసి మందుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ సైదులు, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, ఢిల్లీ శేఖర్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహమ్మద్ రఫీ, గోపగోని మహేష్ యాదవ్,తూర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పిఆర్టియుటిఎస్ యాదగిరిగుట్ట మండల శాఖ




**యాదగిరిగుట్ట, ఆగష్టు 21( ప్రభాత సూర్య ):** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర సంఘ ఆదేశానుసారం సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం రోజున ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నాను ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిఆర్టియుటిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్ రావు కోరారు. పిఆర్టియుటిఎస్ గుట్ట మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు గడ్డమీద పాండురంగం,ప్రధాన కార్యదర్శి మంగు భాస్కర్,పెద్ద ఎత్తున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## సోమనాధ క్షేత్రం కు వెండి పాదుకలు అందజేత




**చౌటుప్పల్.ఆగస్టు 21. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రం 14వ వార్డులోని సోమనాధ క్షేత్రం నందు అఖండ మహా మృత్యుంజయ యాగం ప్రతినెల మాస శివరాత్రి రోజు జర్మబడుచున్నదని ఇందులో భాగంగా గురువారం 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్ సోమనాధ క్షేత్రం కు వెండి పాదుకలను వారి చేతుల మీదుగా సోమనాధ క్షేత్రం నిర్వాహకులకు అందజేశారు. అదేవిధంగా వారి చేతుల మీదుగా అఖండ మాస మృత్యుంజయ యాగంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడుగు మాణిక్యం, వేముల నరసింహ, గట్టు ప్రభాకర్, అప్పిడి రామిరెడ్డి, సోమనాథ్ క్షేత్ర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

-జైకేసారంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు క్రిష్ణయ్య



**చౌటుప్పల్. ఆగస్టు 21. ప్రభాత సూర్య :** గ్రామపంచాయతీలలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామాలలో పారిశుద్య సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రం జై కేసారం గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ... తెలంగాణలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేకపోవడంతో సమస్యల నిలయాలుగా గ్రామపంచాయతీలు ఉన్నాయని అన్నారు. ఎల్లంకి అడ్డరోడ్డు నుండి నేలపట్ల వరకు ఆకాల వర్షాలకు రోడ్లు గుంతల మయంగా మారడంతో వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు. తక్షణమే రోడ్డును మరమ్మతులు చేపట్టాలని అన్నారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, సిపిఎం గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బోదాస్ వెంకటేశం, సిపిఎం నాయకులు మాడగోని మారయ్య, పల్లె శివకుమార్,పొట్ట సాంబశివులు,నక్క లక్ష్మయ్య,వనం విజయ్ కుమార్,బోదస్ సుధాకర్, పల్లె రానమ్మ,సమిరెడ్డి రాణమ్మ,నక్క సత్తమ్మ, కోర్పూరి స్వప్న,నక్క నరసింహ,కొప్పుల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా రాధాకృష్ణ యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాక్రిష్ణ యాదవ్ ను బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైనట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రజలు నాకు ఇచ్చిన ప్రేమ, గౌరవం, విశ్వాసం నన్ను మరింత బాధ్యతగా మార్చిందనీ, నేను ఈ పదవి స్వీకరించడం ఒక గౌరవం మాత్రమే కాదనీ, ఒక మహత్తరమైన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పటినుండో ప్రజల కోసం, దేశం కోసం, జాతి కోసం పోరాటం చేస్తూనే ఉందనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం కొత్త దిశగా ముందుకు సాగుతోందనీ, అదే మార్గంలో మన జిల్లా, మన పట్టణం అభివృద్ధి చెందేలా నేను కృషి చేస్తాననీ,.ప్రతీ ఒక్కరిని కలుపుకుంటూ ఎటువంటి తారతమ్యాలు చూపకుండా ముందుకు నడిచే విధంగా సమన్యాయం పాటిస్తాననీ తెలిపారు. నేను రాజకీయాలలోకి వచ్చిందీ అధికారానికి కాదు, సేవకోసం. ప్రజల గుండెలో వినిపించే ప్రతి సమస్యే నా వాణిగా మారుతుందనీ, ఒక విద్యార్థి చదువుకోలేక ఇబ్బందిపడితే అది నా బాధగా భావిస్తూ, ఒక యువకుడు ఉద్యోగం కోసం తలుపులు తడితే అది నా కర్తవ్యంగా భావిస్తానని తెలిపారు. ఒక తల్లి తన పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందితే అది నా పోరాటంగా భావించి, ఒక కార్మికుడు తన చెమటకు న్యాయం లేక బాధపడితే అది నా యుద్ధంగా భావిస్తూ మహిళల రక్షణ, గౌరవం కోసం ఎప్పుడూ నిలబడి ఉంటానన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహకారం ఉంటే రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లా అర్బన్ లో పార్టీ మరింత బలపడుతుందన్నారు. ఈ పదవి నాకు ఇచ్చింది పార్టీ అని, కానీ శక్తి ఇచ్చేది మాత్రం ప్రజలే నని,. మీరు నా వెన్నంటే ఉంటే నేను ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనే ధైర్యం కలిగి ఉంటాననీ పేర్కొన్నారు..నాకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, నా సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా భాధ్యతలు అప్పగించిన పార్టీకీ, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజినెస్

### ఐదేళ్లలో రిటైల్ రంగం వృద్ధి డబుల్



దేశంలో రిటైల్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యం తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో బఫర్‌గా పనిచేసే మనదేశ మార్కెట్ ఇందుకు ఊతమిస్తోంది. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారత రిటైల్ రంగం దాదాపు 1.93 ట్రిలియన్ డాలర్ల(రూ. 168 లక్షల కోట్ల)తో రెట్టింపునకు చేరుకుంటుందని డెలాయిట్-ఫిక్కీ సంయుక్త నివేదిక వెల్లడించింది. 2024లో స్పాటింగ్ ఇండియాస్ ప్రైమ్ ఇన్నోవేషన్ మూమెంట్ నివేదిక ప్రకారం, దేశ రిటైల్ రంగం రూ. 75 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో ఈ రంగం ఏటా 10 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోంది. ప్రధానంగా డిజిటల్ వినియోగం, ప్రీమియమైజేషన్‌తో పాటు పట్టణ, ఇతర ప్రాంతాల్లో ఈ-కామర్స్ వృద్ధి వేగంగా విస్తరిస్తుండటం, వినియోగం బలంగా ఉండటంతో రిటైల్ రంగానికి కలిసి వస్తుంది. జెన్‌జీ తరం ఖర్చుకు వెనుకాడకపోవడంతో కొనుగోలు శక్తి, డిమాండ్ పటిష్టంగా ఉందని నివేదిక వెల్లడించింది. ఇటీవల పలు దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు పెరుగుతుండటం, సుంకాల విషయంలో సానుకూలంగా మారుతుండటం, ఎగుమతుల్లో ప్రపంచ బ్రాండ్లతో మన దేశ ఉత్పత్తులు పోటీ పడుతున్నాయి. దీనివల్ల మేడ్-ఇన్-ఇండియా వస్తువులకు కొత్త మార్కెట్లు లభిస్తున్నాయని డెలాయిట్ తెలిపింది. ప్రస్తుతం దేశ ఎఫ్ఎంసీజీ, రిటైల్ రంగాలు కొత్త దశకు మారుతున్నాయి. డిజిటల్-ఫస్ట్, ప్రీమియమైజేషన్, క్విక్ కామర్స్ విస్తరణ ద్వారా వృద్ధి వేగవంతంగా కొనసాగుతుందని నివేదిక పేర్కొంది.

### ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ప్రతిపాదన




ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంను జీఎస్టీ నుంచి మినహాయించాలని కేంద్రం ప్రతిపాదించిందని బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఇన్సూరెన్స్ కమిటీ కన్వీనర్ సామ్రాట్ చౌదరి బుధవారం తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ అమలవుతోంది. 13 మంది సభ్యులతో కూడిన మంత్రుల బృందం బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటి అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం తన నివేదికను జీఎస్టీ కౌన్సిల్‌కు సమర్పిస్తుంది. కొన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనలను కూడా ఈ నివేదికలో చేర్చనున్నట్లు ఆయన చెప్పారు. రేట్లను తగ్గించడానికి సభ్యులందరూ ఆమోదం తెలిపారు. కొన్ని రాష్ట్రాలు తమ అభిప్రాయాలను తెలియజేశాయని, రేట్లపై తుది నిర్ణయం కౌన్సిల్ తీసుకుంటుందని పేర్కొన్నారు. బీమాపై కేంద్రం చేసిన మినహాయింపు ప్రతిపాదన ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చేసింది. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీని మినహాయించడం వల్ల కేంద్రానికి ఏటా దాదాపు రూ.9,700 కోట్ల ఆదాయం తగ్గుతుందని అంచనా వేశామని సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.

# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు బోనస్ ప్రకటన




ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు మంచి వార్తను అందించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) కోసం బోనస్ ప్రకటించింది. ఇది ఉద్యోగుల తపనకు గట్టి బహుమతి లాగా మారింది. ఈసారి ఇన్ఫోసిస్ సగటున 80 శాతం పనితీరు బోనస్ చెల్లించనుంది. ఇది ఉద్యోగులకు పంపిన అంతర్గత మెమో ద్వారా తెలిసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈసారి బోనస్ శాతం పెరిగింది. ముందటి సారి సగటు బోనస్ 65 శాతంగా ఉండగా, ఇప్పుడు 80 శాతానికి చేరింది. ఇది ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ అంచనాలను మించి ప్రదర్శన ఇచ్చింది. దీంతో కంపెనీ ఈ ప్రోత్సాహక బోనస్‌ను ప్రకటించింది. 2025 జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం 8.7% పెరిగి ?6,921 కోట్లకు చేరింది. ఆదాయం కూడా 7.5% పెరిగి ?42,279 కోట్లకు చేరింది. ఈ రెండు గణాంకాలు కంపెనీ బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తున్నాయి. ఈసారి బోనస్ ప్రధానంగా బ్యాండ్ 6 లేదా ఆ కింది స్థాయిలో ఉన్న ఉద్యోగులకు వర్తిస్తుంది. అంటే జూనియర్ మరియు మిడ్-లెవల్ ఉద్యోగులకు ఇది వర్తించనుంది. ఉద్యోగుల పనితీరు రేటింగ్‌ను బట్టి బోనస్ శాతం మారుతుంది. ఉత్కృష్టంగా పని చేసిన ఉద్యోగులకు మంచి శాతం బోనస్ అందనుంది. ఉదాహరణకు:పీఎల్6 స్థాయిలో ఉన్న ఉద్యోగులు అత్యుత్తమ రేటింగ్ ఉంటే 85 శాతం బోనస్ పొందతారు. కనీసం 75 శాతం మాత్రం అందుతుంది. పీఎల్4 స్థాయి ఉద్యోగులకు 80 నుంచి 89 శాతం మధ్య బోనస్ లభిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరుపై కంపెనీ పెట్టిన నమ్మకానికి నిదర్శనం. ఇన్ఫోసిస్ ఎప్పుడూ తన ఉద్యోగులను ప్రోత్సహించే విధానాన్నే అనుసరిస్తోంది. మంచి ఫలితాల కోసం కృషి చేసిన వారికి గౌరవాన్ని ఇచ్చే విధంగా ఈ బోనస్ పాలసీ ఉండటం గమనార్హం. ఇది ఉద్యోగుల మధ్య సానుకూల వాతావరణాన్ని కలిగిస్తుంది. ఇన్ఫోసిస్ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల నిబద్ధతను మరింతగా పెంచే అవకాశం కల్పిస్తుంది. ఉద్యోగుల ప్రోత్సాహానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. మంచి పనికి మంచి బహుమతి ఇవ్వడం ద్వారా కంపెనీ ఎప్పుడూ ముందుంటుందని చూపించింది. ఈ బోనస్ ప్రకటన ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంగా పనిచేస్తున్న వారికి ఒక మంచి వార్త. ఇది వర్క్ కల్చర్‌ను మెరుగుపరచడమే కాకుండా, కొత్త లక్ష్యాలవైపు మళ్లే ప్రేరణనిస్తుంది. మంచి పనితీరు చేస్తే, గౌరవం తప్పక వస్తుందనే సందేశాన్ని ఈ కంపెనీ మళ్లీ నిరూపించింది.

# బ్యాంకు ఉద్యోగాల్లో సిబిల్ స్కోర్ పాత్రపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు




కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రక్రియలో సిబిల్ స్కోర్ అవసరం లేదని స్పష్టం చేశారు. బ్యాంకు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో క్రెడిట్ స్కోర్‌ను సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. అయితే, ఆర్థిక క్రమశిక్షణను పాటించే అభ్యర్థులను బ్యాంకులు ఎంపిక చేయడానికి ప్రాధాన్యత ఇస్తాయని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు బ్యాంకు ఉద్యోగ ఆకాంక్షులకు స్పష్టతను తీసుకొచ్చాయి. అయినప్పటికీ, బ్యాంకు ఉద్యోగంలో చేరే సమయంలో అభ్యర్థులు తమ క్రెడిట్ స్కోర్‌ను సమర్పించాల్సి ఉంటుందని మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. ఇది బ్యాంకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఆర్థిక బాధ్యతను పరిగణనలోకి తీసుకునే విధానంలో భాగమని ఆయన పేర్కొన్నారు. బ్యాంకులు తమ సిబ్బంది నుండి ఉన్నత ప్రమాణాలను ఆశిస్తాయని, ఇందులో ఆర్థిక స్థిరత్వం కూడా ఒక ముఖ్యమైన అంశమని ఆయన ఉద్ఘాటించారు. సిబిల్ రికార్డు అప్‌డేట్ కాని సందర్భాల్లో, అభ్యర్థులు సంబంధిత బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుండి నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందాలని మంత్రి సూచించారు. ఈ చీజ అనేది అభ్యర్థి ఆర్థిక బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని నిర్ధారించే ఒక ముఖ్యమైన డాక్యుమెంట్‌గా పనిచేస్తుంది. ఈ విధానం ద్వారా బ్యాంకులు తమ ఉద్యోగుల ఆర్థిక నీతిని నిర్ధారించుకోవడానికి ప్రయత్నిస్తాయని ఆయన వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ ఉన్న వ్యక్తులనే బ్యాంకులు తమ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆశిస్తున్నాయని మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఈ నేపథ్యంలో, బ్యాంకు ఉద్యోగ ఆకాంక్షులు తమ క్రెడిట్ హిస్టరీని సక్రమంగా నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవచ్చని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి మార్గదర్శకంగా నిలుస్తాయి.

# ఆసియా కప్‌లో ఆడేందుకు భారత జట్టుకు గ్రీన్ సిగ్నల్!

## మల్టీ నేషనల్ టోర్నీలు అడ్డుకోబోమన్న క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలు..!



భారత క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఆసియా కప్‌లో పాల్గొననున్నది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌ను టీమిండియా ఆడుతుందా? లేదా? అన్న అనుమానాలున్నాయి. అయితే, తాజాగా బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. భారత జట్టును ఆసియా కప్‌లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం ఆపదంటూ క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం పేర్కొంది. ఇప్పటికే భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో జట్లు ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నట్లుగా నివేదిక తెలిపింది. ఆసియా కప్ సెప్టెంబర్ 9న మొదలు కానున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని గుర్తు చేస్తూ అమాయక పర్యాటకుల ప్రాణాలు తీశారని.. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే దేశంతో క్రికెట్ ఏంటని పలువురు మండిపడుతున్నారు. ఆసియా కప్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఇప్పటికే ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని.. మల్టీ నేషనల్ టోర్నీల్లో ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ కార్యకలాపాలకు సంబంధించి పాకిస్తాన్‌తో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఓ విధానం అమలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పాకిస్తాన్‌తో పాల్గొనే క్రీడా కార్యకమాలపై భారతదేశ విధానం.. ఆ దేశంతో వ్యవహరించే మొత్తం విధానాన్ని ప్రతిబింబిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. 'ఒక దేశంలోని ద్వైపాక్షిక క్రీడా కార్యక్రమాల విషయానికి వస్తే.. భారత జట్లు పాకిస్తాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొనవు.. పాకిస్తాన్ జట్లను భారత్‌లో ఆడేందుకు అనుమతించమని.. అయితే, మల్టీ నేషనల్ టోర్నీలు మాత్రం ప్రభావితం కావు. ఆసియా కప్ మల్టీ నేషనల్ టోర్నీ కాబట్టి భారత క్రికెట్ జట్టును మేం అడ్డుకోం. కానీ, పాకిస్తాన్ భారత గడ్డపై ద్వైపాక్షిక మ్యాచులు ఆడటానికి అనుమతించం. కానీ, ఒలింపిక్ చార్టర్‌కు కట్టుబడి ఉన్నందున మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లలో ఆడకుండా వారిని ఆపం' అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆసియా కప్ ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఈ టోర్నీకి యూఏఈ వేదికగా జరుగనున్నది. భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూపులో ఉన్న విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. టోర్నీ బీసీసీఐ నిర్వహించనుండగా.. యూఏసీ వేదికగా నిర్వహించనున్నారు. ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్, యూఏఈ, బంగ్లాదేశ్, శ్రీలంక, ఒమన్ జట్లు కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నాయి. అయితే, ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్ సంఘటనల నేపథ్యంలో మ్యాచ్‌పై పలు పార్టీల నేతలతో పాటు పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల భారత క్రికెటర్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో పాకిస్తాన్‌తో ఆడటానికి నిరాకరించిన విషయం తెలిసిందే. హర్భజన్ సింగ్, కేదార్ జాదవ్ వంటి చాలా మంది మాజీ క్రికెటర్లు ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు చిరకాల ప్రత్యర్థులు పోటీపడడం ఇదే మొదటిసారి. ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు మూడుసార్లు పోటీపడే అవకాశం ఉంది. గ్రూప్ దశ తర్వాత, రెండు జట్లు సూపర్ ఫోర్ దశలో, ఫైనల్‌లో కూడా తలపడే అవకాశాలు ఉన్నాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. భారత జట్టు సెప్టెంబర్ 10న యుఏఈతో జరిగే ఆసియా కప్‌లో తన తొలి మ్యాచ్‌ను ఆడుతుంది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడుతుంది, గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో జరుగుతుంది.

### ముంబయి జట్టుకు షాక్.. కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!



సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళీ సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో ముంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు. రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023-24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024-25లో ఇరానీ కప్, 2022-23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్-క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు. ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.

## స్పోర్ట్స్

### 'నోటికొచ్చినట్లు వాగొద్దు.. టీమిండియాకు దొరికిన వజ్రం అతడు'




టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై గత కొన్నాళ్లుగా విమర్శల వర్షం కురుస్తోంది. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఐదింట అతడు మూడు టెస్టులు మాత్రమే ఇందుకు ప్రధాన కారణం. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసమే బుమ్రా విషయంలో తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ముందుగానే ప్రకటించాడు. తగినట్లుగానే ఆండర్సన్-టెండుల్కర్ ట్రోఫీలో లీడ్స్, లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లోనే బుమ్రా ఆడాడు. అతడు ఆడిన ఈ మ్యాచ్‌లలో రెండింట టీమిండియా ఓడింది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్లు బుమ్రా తనకు నచ్చినపుడు విశ్రాంతి తీసుకుని.. నచ్చినపుడు ఆడటాన్ని విమర్శించారు. మరికొందరు మాత్రం బుమ్రా ఆడితేనే టెస్టుల్లో భారత జట్టుకు ఓటమి తప్పదని ట్రోల్ చేశారు.

నోటికొచ్చినట్లు వాగొద్దు

ఇక ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను శుబ్‌మన్ గిల్ సేన 2-2తో సమం చేసింది. తదుపరి టీమిండియా ఆసియా టీ20 కప్ టోర్నీ ఆడనుండగా.. బుమ్రా ఈ జట్టులో భాగంగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ బుమ్రా విమర్శకులకు ఘాటుగా కౌంటర్ ఇచ్చాడు. "ఇంగ్లండ్‌లో బుమ్రా ఆడని మ్యాచ్‌లలోనే టీమిండియా గెలిచిందని నోటికొచ్చినట్లు మాట్లాడేవాళ్లు.. నోళ్లు తెరిచేముందు కాస్త జాగ్రత్తగా ఉండలి. బుమ్రా ఒక్కడే ఫార్మాట్లకు అతీతంగా జట్టును ఎన్నిసార్లు గెలిపించాడో మీకు తెలుసా?

టీమిండియాకు దొరికిన అరుదైన వజ్రం

అతడొక మ్యాచ్ విన్నర్. టీమిండియాకు దొరికిన అరుదైన వజ్రం. అతడి గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదు. అతడి కెరీర్‌పై ఒక్క మచ్చ కూడా లేదు. తనెంతో అంకితభావం గల ఆటగాడు" అని బుమ్రాపై కైఫ్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక ఆసియా కప్ టోర్నీలో బుమ్రా అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదన్న కైఫ్.. ఒమన్, యూఏఈ వంటి జట్లతో ఆడేటపుడు విశ్రాంతి తీసుకోవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది కాబట్టి.. ఒక్కో మ్యాచ్‌లో కేవలం నాలుగు ఓవర్లే వేయాల్సి ఉన్నందున సమస్య ఉండదని పేర్కొన్నాడు.

యూఏఈ వేదికగా..

ఏదేమైనా భారత టీ20 జట్టులో బుమ్రా పాత్ర ముఖ్యమని.. అతడు లేని జట్టును ఊహించుకోలేమని కైఫ్ పేర్కొన్నాడు. కాగా సెప్టెంబరు 9- 28 వరకు యూఏఈ వేదికగా ఆసియా కప్-2025 టోర్నీకి షెడ్యూల్ ఖరారైంది. కాగా ఇప్పటి వరకు తన కెరీర్‌లో 70 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా.. 89 వికెట్లు కూల్చాడు. ఇ?క ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ రైటార్మ్ పేసర్ 145 మ్యాచ్‌లలో కలిపి 183 వికెట్లు కూల్చాడు.




# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథ తో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మీ మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్‌తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుంది ఈ పాట.

# రామ్ కొత్త సినిమా.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

స్కంద, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్స్ ఎదుర్కొన్న హీరో రామ్.. మాస్ పక్కనబెట్టేశాడు. క్లాస్ సినిమా చేశాడు. అదే 'ఆంధ్ర కింగ్ తాలుకా'. ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ హీరోయిన్. ఇదివరకే ఓ మెలోడీ పాట రాగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు రిలీజ్ తేదీని ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే చాలావరకు సినిమాలన్నీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసేసుకున్నాయి. వచ్చే రెండు నెలల్లో రవితేజ 'మాస్ జాతర', తేజ సజ్జా 'మిరాయ్', అనుష్క 'ఘాటీ', పవన్ కల్యాణ్ 'ఓజీ', రిషభ్ శెట్టి 'కాంతార' తదితర చిత్రాలు రాబోతున్నాయి. డిసెంబరులో 'రాజాసాబ్' లైనులో ఉంది. దీంతో కొత్త సినిమాలొచ్చినా సరే అన్ సీజన్‌లోనే రావాల్సి ఉంటుంది. ఇప్పుడు రామ్ చిత్రం కూడా నవంబర్ 28న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అయితే 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాకు చిన్న ప్రాబ్లమ్ ఉంది. ఇదొచ్చిన వారానికి 'రాజాసాబ్' రిలీజ్ కానుంది. ఒకవేళ ఇది సంక్రాంతికి వాయిదా పడినా, అదే తేదీకి 'అఖండ 2' రావొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండింటిలో ఏది రిలీజైనా సరే రామ్ చిత్రానికి కలెక్షన్స్ పరంగా ఇబ్బంది ఉండొచ్చు. 'ఆంధ్ర కింగ్ తాలుకా' చిత్రం హీరోలని అభిమానించే ఫ్యాన్ బయోపిక్ అని చెప్పారు. ఇందులో భాగ్య శ్రీ హీరోయిన్. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే రామ్-భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారని, ప్రస్తుతం డేటింగ్ కూడా చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.




# ఓటీటీలో కాజోల్ హార్రర్ థ్రిల్లర్ మా డిజిటల్ డెబ్యూ..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది

ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.